క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కడప కార్పొరేషన్: కడప నగర శివార్లలోని మూలవంక 132 కేవీ సబ్ స్టేషన్‌లో మరమ్మతులు కారణంగా ఈనెల 22వ తేది శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని కడప డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎల్. నరసింహప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. దీనివల్ల మూలవంక, చిన్నకాంపల్లె, నాగిరెడ్డిపల్లె, రిమ్స్, ఐటీ పార్కు, గొర్లపల్లె, దర్బార్ పేట, తెలుగుగంగ కాలనీ, క్రిష్టాపురం సబ్‌స్టేషన్ల పరిధిలోని ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు.

నేడు శ్రీ సత్యదేవుడి కల్యాణోత్సవం

కడప కల్చరల్ : కడప నగరం గడ్డిబజారులోని శ్రీ లక్ష్మి సత్యనారాయణస్వామి ఆలయంలో శనివారం 59వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్నామని ఆలయ ప్రధాన అర్చకులు విజయ్‌భట్టర్ తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామి వారికి అష్టోత్తర శతకలశాభిషేకం నిర్వహిస్తామన్నారు. అనంతరం శ్రీ లక్ష్మినారాయణ, సుదర్శన హోమాలు ఉంటాయని తెలిపారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ ఉంటాయన్నారు. సాయంత్రం 5.30 గంటలకు స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తామన్నారు. రాత్రి గ్రామోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

కడప కోటిరెడ్డిసర్కిల్ : కడప నగరంలోని సంజీవరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు వివిధ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు సెంటర్ ఇన్‌చార్జి బీవీ లక్ష్మిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. టైలరింగ్, మగ్గం, బ్యూటీషియన్ కోర్సుల్లో ఉచిత శిక్షణకు ఈనెల 25వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 96764 81208, 93464 31842 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

మోటర్ వెహికల్ సవరణ చట్టం 2019 రద్దు చేయాలి

కడప వైఎస్ఆర్ సర్కిల్: మోటర్ వెహికల్ సవరణ చట్టం 2019ను రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కామనూరు శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిన్న వాహన యజమానులు, వ్యక్తిగత వాహనంపై కూడా భారం మోపుతూ ప్రభుత్వం వెహికల్ స్క్రాపింగ్ పాలసీని తీసుకొచ్చిందని, ఇది తయారీ కంపెనీల యాజమానుల లాభాలను రక్షించడానికి ఉద్దేశించినదన్నారు. భారత ప్రభుత్వం అనుసరించిన పై విధానాలన్నింటి ఫలితంగా రోడ్డు రవాణా రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయి కార్మికులు కష్టాలపాలు అయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు సుంకర రవి, లింగప్ప ,రవి రాము, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

23న రౌండ్ టేబుల్ సమావేశం

కడప వైఎస్ఆర్ సర్కిల్: ఈ నెల 23న వైఎస్సార్ జిల్లాను వైఎస్సార్ కడప జిల్లాగా మార్చాలని డిమాండ్ చేస్తూ నగరంలోని ఎన్జీయు భవన్ లో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించనున్నామని, ఈ సమావేశాన్ని జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఘన చరిత్ర కలిగిన కడప జిల్లా పేరు సాధనకై జరుగుతున్న రౌండ్ టేబుల్ సమావేశానికి పార్టీ ప్రజా సంఘాలు, మేధావులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

సూపర్ కే గోల్డ్ మెంబర్‌షిప్ ప్రారంభం



సూపర్ కే గోల్డ్ మెంబర్‌షిప్‌ను ప్రారంభిస్తున్న నీరజ్, అనిల్

కడప రూరల్: ఫ్రాంచైజీ సూపర్ మార్కెట్ సూపర్ కే గోల్డ్ మెంబర్‌షిప్‌ను వ్యవస్థాపకులు బిట్స్ పిలానీ పూర్వ విద్యార్థులు నీరజ్ మెంటా, అనిల్ తొంటేపు శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యాలయంలో ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలోనే సూపర్ కే నాణ్యతతో కూడిన అతి పెద్ద ఫ్రాంచైజీ అని తెలిపారు. రాయలసీమ ప్రాంత ప్రజలకు నెలసరి కిరాణా కొనుగోళ్లపై అత్యుత్తమ విలువను అందజేసేలా గోల్డ్ మెంబర్‌షిప్‌ను రూపొందించామని తెలిపారు. సూపర్ కే యాప్ ద్వారా మెంబర్‌షిప్‌లో చేరి ప్రతి బిల్లుపై 10 శాతం క్యాష్ బ్యాక్ సదుపాయం పొందవచ్చని అన్నారు. వినియోగదారుల మన్ననలు పొందడమే తమ కంపెనీ ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు.



వైవీయూ: విశ్వవిద్యాలయంలో పతంజలి విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటిస్తున్న వీసీ, రిజిస్ట్రార్ తదితరులు



వైవీయూ: ఆర్ట్స్ కళాశాలలో యోగ దినోత్సవం



కడప కల్చరల్ : ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ఆధ్వర్యంలో...



కడప కల్చరల్ : ఆసనాలు వేస్తున్న యోగా సాధకులు

యోగా చేద్దాం.. ఆరోగ్యంగా ఉందాం

వైవీయూ: అంతర్జాతీయ యోగ దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం కడప నగరంలోని పలు విద్యాసంస్థల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సంస్థల్లోని అధికారులు, అధ్యాపకులు పలు యోగాసనాలు వేసి యోగ పట్ల ఉన్న నిబద్ధతను తెలియజేశారు.

– యోగివేమన విశ్వవిద్యాలయంలోని క్రీడాశాస్త్ర విభాగం ఆవరణంలో యోగ గురువు పతంజలి విగ్రహానికి వైస్ చాన్సలర్ ఆచార్య చింతా సుధాకర్, రిజిస్ట్రార్ ఆచార్య వై.పి. వెంకటసుబ్బయ్య, ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. రఘునాథరెడ్డిలు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ యోగ ప్రాధాన్యతను వివరించారు. ప్రపంచదేశాల్లో యోగకు లభిస్తున్న ఆదరణ గురించి, ప్రయోజనాల గురించి పేర్కొన్నారు. కార్యక్రమంలో వైవీయూ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి డాక్టర్ కె. రామసుబ్బారెడ్డి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రాంతీయ కార్యాలయంలో..

కడప నగరం శంకరాపురంలోని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రాంతీయ కార్యాలయంలో అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఈఓ ఎం. అనూరాధ ముఖ్యఅతిథిగా విచ్చేసి యోగ సాధన ప్రాముఖ్యతను వివరించారు. విద్యలో వ్యాయామ విద్యకు, యోగకు ఇస్తున్న ప్రాధాన్యతను వివరించారు. అనంతరం డీఈఓతో పాటు స్కౌట్స్ అండ్ గైడ్స్, విద్యార్థినులు యోగ ఆసనాలు చేశారు. కార్యక్రమంలో సమగ్రశిక్షా అభియాన్ సెక్టోరియల్ అధికారులు సి. విశ్వనాథరెడ్డి, ధనలక్ష్మి, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి డి. ప్రమీల, కోశాధికారి బి. శివశంకర్‌రెడ్డి, అసిస్టెంట్ సెక్రటరీ బి. ఖాదర్‌బాషా, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి అరుణకుమారి, గైడ్స్ ట్రైనింగ్ కమిషనర్ వి. చంద్రావతి, లక్ష్మీకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాలలో..

కడప నగరంలోని ప్రభుత్వ పురుషుల కళాశాలలో నిర్వహించిన యోగ వేడుకల్లో కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. రవీంద్రనాథ్, అధ్యాపకులు పాల్గొని యోగ ఆసనాలు చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. ఎం. రమేష్, ఎన్ఎస్ఎస్ అధికారులు డా. అంకాల నాగరాజు, శివరామకృష్ణ, లీలావర్థిని, అధ్యాపకులు పాల్గొన్నారు.

మహిళా డిగ్రీ కళాశాలలో..

కడప నగరంలోని ఎస్‌కేఆర్ అండ్ ఎస్‌కేఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన యోగ దినోత్సవంలో ప్రిన్సిపాల్ డా. వి. సలీంబాషా యోగ వర్క్‌షాప్‌కు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఫిజికల్ డైరెక్టర్ మదన్ విద్యార్థులతో యోగ చేయించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీఓలు డా. విజయలక్ష్మిదేవి, డా. పి. శచీదేవి, కృష్ణవేణి, డా. గురుమోహన్‌రెడ్డి, శ్రీనివాసులరెడ్డి, శాలిని, నాగవేణి, రవిశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

– కడప నగరంలోని నాగార్జున మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన యోగ దినోత్సవంలో యోగ నిపుణుడు శేషారెడ్డి విచ్చేసి యోగ విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

– యోగి వేమన విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం యూనిట్ ఆధ్వర్యంలో ×మహిళా సాధికారత కోసం యోగాపై ఒకరోజు జాతీయస్థాయి వెబినార్× నిర్వహించారు. ఈ సందర్భంగా వైవీయూ ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.రఘునాథరెడ్డి మాట్లాడుతూ ప్రపంచ దేశాలన్నీ భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలను గురించి గొప్పగా చెప్పుకుంటున్నాయన్నారు. జాతీయ సేవా పథకం సమన్వయకర్త డా.ఎన్. వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ శారీరకంగా, మానసికంగా సంపూర్ణ ఆరోగ్యానికి యోగాభ్యాసం సులువైన సాధనమని తెలిపారు. యోగ శిక్షకుడు డా.ఆర్. రంగనాథ రెడ్డి మాట్లాడుతూ మహిళా సాధికారత కోసం యోగా సాధన గురించి అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ -4,7 పీఓలు డా. కె. లలిత, ఎస్. సునీత మాట్లాడారు.



కడప ఎడ్యుకేషన్ : ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో యోగా చేస్తున్న విద్యార్థినిలు

కడప కల్చరల్ : ప్రపంచానికి భారతదేశం ఇచ్చిన అద్భుతమైన వరం యోగా అని భారత జాతీయ కళా సంస్కృతి వారసత్వ పరిరక్షణ సంస్థ (ఇంటాక్) జిల్లా కన్వీనర్ లయన్ కె.చిన్నపరెడ్డి అన్నారు. ప్రపంచ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఇంటాక్ ఆధ్వర్యంలో స్థానిక మిత్ర యోగ కేంద్రంలో సంస్థ నిర్వాహకులు, యోగా థెరపిస్టు డాక్టర్ ఆర్.రంగనాథరెడ్డి ఆధ్వర్యంలో సాధకులతో యోగాసనాలు చేయించారు. నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ మణికంఠ, ఆర్. రంగనాథరెడ్డి యోగా ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా లయన్ చిన్నపరెడ్డి, లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య జిల్లా అధ్యక్షులు పోతుల వెంకటరామిరెడ్డి తదితరులు డాక్టర్ ఆర్ రంగనాథ రెడ్డిని సత్కరించారు.

ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో..

స్థానిక హౌసింగ్ బోర్డు శ్రీ కోదండ రామాలయంలో శుక్రవారం ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ఆధ్వర్యంలో యోగాసనాల ప్రదర్శన నిర్వహించారు. అలాగే ఆకాశవాణి కడప కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో సీనియర్ యోగా శిక్షకులు చుండూరి మహేష్, డాక్టర్ ఎస్.హిమబిందు పాల్గొని యోగా ప్రాముఖ్యతను తెలిపారు.

బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో..

బ్రహ్మకుమారీ ఈశ్వరీయా విశ్వవిద్యాలయం జిల్లాశాఖ ఆధ్వర్యంలో సంస్థ కో ఆర్డినేటర్ గీతా అక్కయ్య కడప శిల్పారామంలో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. శిల్పారామం రాష్ట్ర పాలనాధికారి మునిరాజు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. కార్యక్రమంలో బ్రహ్మకుమారీ స్థానిక ప్రతినిధులు ప్రదీప, ఈశ్వరీ, కావ్య అక్కయ్యలు పాల్గొన్నారు.

– కడప నగరానికి చెందిన యోగా గురువు, మిత్ర యోగా కేంద్రం నిర్వాహకులు డాక్టర్ ఆర్.రంగనాథరెడ్డిని ఆయన సన్నిహితులు, శ్రేయోభిలాషులు ఘనంగా సత్కరించారు. ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం రాజీవ్ మార్గ్‌లోని విద్యాసాగర్ ఆర్థో ఆస్పత్రిలో డాక్టర్ విద్యాసాగర్ దంపతులు ఆయన సేవలను కొనియాడి ఘనంగా సత్కరించారు. రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ ప్రధాన కార్యదర్శి కొండూరు జనార్దన్‌రాజు, స్థానిక వైద్య ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

కడప ఎడ్యుకేషన్: యోగా చేయడం ద్వారా మానసిక ప్రశాంతతోపాటు రోజంతా ఉల్లాసంగా గడపవచ్చని జిల్లా విద్యాశాఖ అధికారి మర్రెడ్డి అనురాధ పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం కడప చెమ్మియాపేట బాలికల హైస్కూల్లో నిర్వహించిన యోగా డే కార్యక్రమంలో డీఈఓ అనురాధతోపాటు సమగ్ర శిక్ష ఏఎంఓ ధనలక్ష్మిలు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఆమె యోగాసనాలను చేశారు. ఈ కార్యక్రమంలో వేంపల్లి ఎంఈఓ స్టాలిన్, ఎస్ఎఫ్‌జి సెక్రటరి అరుణ, హెడ్‌మాస్టర్ మేరీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ అంధుల పాఠశాలలో...

కడప నగరంలోని ప్రభుత్వ అంధుల పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్‌ఎం వేపరాల ఎబినెజర్ యోగా ప్రాముఖ్యత వివరించారు. పిల్లలతో కలిసి ఆయన యోగాసనాలు చేశారు.

– నిత్యం యోగా చేయడం ద్వారా శారీరకంగా, మానసికంగా దృఢపడతారని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సూర్యారావు పేర్కొన్నారు. శుక్రవారం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో యోగా గురువు అయ్యవారురెడ్డి తన శిష్య బృందంతో పలు ఆసనాల గురించి వివరించారు. పిల్లలతో యోగాసనాలను చేయించారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారులు షకీలాబేగం, గోవిందరెడ్డి పాల్గొన్నారు.

– కడపలోని సాయిక్రిష్ణ హైస్కూల్లో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పలు రకాల యోగాసనాలు వేశారు. అనంతరం ప్రిన్సిపాల్ సుశీల యోగా దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ అదినారాయణరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ శిరీష పాల్గొన్నారు.



కడప కల్చరల్ : శిల్పారామంలో యోగా సాధన చేస్తున్న ప్రజలు



కడప కల్చరల్: ఆకాశవాణి కడప కేంద్రంలో యోగాసనాలు వేస్తున్న సిబ్బంది



కడప కల్చరల్ : డాక్టర్ రంగనాథరెడ్డిని సత్కరిస్తున్న డాక్టర్ విద్యాసాగర్‌రెడ్డి తదితరులు



కడప ఎడ్యుకేషన్ సాయిక్రిష్ణ హైస్కూల్లో ఆసనాలు వేస్తున్న విద్యార్థులు



వైవీయూ: ఎస్‌కేఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఆసనాలు వేస్తున్న విద్యార్థినులు



కడప ఎడ్యుకేషన్: పిల్లలకు యోగాసనాల గురించి వివరిస్తున్న యోగా గురువు అయ్యవారురెడ్డి

కేంద్రీయ విద్యాలయంలో..

కడప ఎడ్యుకేషన్: యోగా సర్వరోగ నివారణి అని కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్ మునీష్‌మీనా అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శుక్రవారం కేంద్రీయ విద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నిత్యం యోగా చేయడం వల్ల విద్యార్థులకు శారీరక దృఢత్వంతోపాటు ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుంచి యోగాభ్యాసాన్ని అలవరచుకోవాలన్నారు. అనంతరం యోగా ట్రైనర్ ప్రసాద్ పిల్లలకు పలు రకాల యోగాసనాలు చేయించడంతోపాటు సూర్య నమస్కారాలను చేయించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

కేఎస్ఆర్ఎంలో...

కడప నగర శివార్లలోని కేఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ యోగా గురువులు ధరణికుమార్ యోగా ప్రాముఖ్యత గురించి వివరించారు. అనంతరం ఆయన విద్యార్థులతో పలు యోగాసనాలను వేయించారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ నాగేశ్వరప్రసాద్, వివిధ విభాగాల అధిపతులు, స్టెప్ మేనేజర్ సుబ్బరాయుడు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ కళాశాలలో...

కడప ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సీహెచ్ జ్యోతి మాట్లాడుతూ యోగా చేయడం ద్వారా విద్యార్థులకు ఆరోగ్యంతోపాటు జ్ఞాపకశక్తి కూడా పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ నాగమ్మ పాల్గొన్నారు.

తపాలశాఖ ఆధ్వర్యంలో ...

కడప వైఎస్ఆర్ సర్కిల్ : ప్రపంచ యోగా దినోత్సవ సందర్భంగా కడప తపాలశాఖ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. యోగా మాస్టర్ వేముల సిద్దయ్య ఈ సందర్భంగా యోగాసనాల ప్రాధాన్యతను తెలియజేశారు. అనంతరం పోస్టల్ అధికారులు, సిబ్బంది చేత యోగాసనాలు అభ్యసింపజేశారు. అనంతరం మాస్టర్ వేముల సిద్దయ్యను పోస్టల్ సూపరింటిండెంట్ రాజేష్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది శ్రీనివాస రెడ్డి, బీజేపీ నేత బాలకృష్ణ యాదవ్, మురళీమోహన్‌రెడ్డి, ఏఎస్పీ భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.



కడప అర్బన్: రిమ్స్‌లో యోగాసనాలు చేస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. సురేఖ, వైద్య విద్యార్థులు



కడప అర్బన్: యోగా చేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది



కడప అర్బన్: యోగా చేస్తున్న ఏఆర్ అదనపు ఎస్పీ ఎస్.ఎస్.ఎస్.వి కృష్ణారావు

యోగాతో మానసిక ప్రశాంతత సాధ్యం

– జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. శ్రీదేవి

కడప అర్బన్: యోగాతో శారీరక, మానసిక ఆరోగ్య ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. శ్రీదేవి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం కడపలోని జిల్లా కోర్టు ఆవరణంలో ×న్యాయ సేవా సదన్×లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో యోగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 6వ అదనపు జిల్లా న్యాయమూర్తి షేక్ ఇంతియాజ్ అహ్మద్, జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ, జడ్జి ఎస్. బాబా ఫకృద్దీన్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఎస్. ప్రవీణ్‌కుమార్, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి కె. ప్రత్యూషకుమారి, మొదటి అదనపు జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్‌క్లాస్ కోర్టు న్యాయమూర్తి జె. నందిని, రెండవ అదనపు జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు న్యాయమూర్తి కె. భార్గవి, మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి. విజయలక్ష్మి, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కోర్టు న్యాయమూర్తి హేమస్రవంతి, కడప న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు బి. గుర్రప్ప, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, మిత్రా యోగా సెంటర్ నిర్వాహకులు డాక్టర్ కె. కల్పన, న్యాయశాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సర్వజన వైద్య కళాశాలలో.....

ప్రభుత్వ సర్వజన వైద్యకళాశాలలో వైద్య కళాశాల విద్యార్థులు యోగా చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. సురేఖ మాట్లాడుతూ యోగా అనేది శరీరం, ఆలోచన, క్రియల ఐక్యతను కలిగివుందన్నారు. యోగా మన ఆరోగ్యానికి, శ్రేయస్సుకు ఎంతో విలువైనదన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాజు దాసరి నిర్వహించారు. ఈ యోగా దినోత్సవంలో వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

పోలీసుశాఖ ఆధ్వర్యంలో ....

ప్రతి ఒక్కరూ తన జీవన శైలిలో యోగాను ఒక భాగంగా చేసుకోవాలని జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) లోసారి సుధాకర్ అన్నారు. నగరంలోని ఉమేష్‌చంద్ర స్మారక కళ్యాణమండపం ఆవరణంలో శుక్రవారం ఘనంగా యోగా దినోత్సవం నిర్వహించారు. అదనపు ఎస్పీ లోసారి సుధాకర్ మాట్లాడుతూ ప్రతీరోజు యోగా చేయడంతో అనారోగ్య సమస్యలు దూరం కావడంతో పాటు, మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది శారీరక, మానసిక సమతుల్యం కోసం తప్పనిసరిగా యోగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్. అదనపు ఎస్పీ ఎస్.ఎస్.ఎస్.వి కృష్ణారావు, ఏఆర్ డీఎస్పీ మురళీధర్, మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ రమాకాంత్, ఆర్ఐలు ఆనంద్, వీరేష్, శ్రీశైలరెడ్డి టైటాస్, కడప ఒన్‌టౌన్ సీఐ సి. భాస్కర్ రెడ్డి, చిన్నచౌక్ సీఐ నరసింహారెడ్డి పాల్గొన్నారు.

వ్యాధులకు దూరం

కడప కోటిరెడ్డిసర్కిల్ : యోగాతో ఆరోగ్యం పదిలంగా ఉండడంతో అనేక వ్యాధులకు దూరంగా జీవించవచ్చని శివబాబా యోగా ఆరోగ్య మందిర్ సీనియర్ యోగా మాస్టర్ చింతమాని చలపతిగౌడ్ అన్నారు. శుక్రవారం యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన యోగా ప్రాధాన్యతను తెలియజేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ నాగమునిరెడ్డి, ప్రభుత్వ బాలికల కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ మస్తాన్, రిటైర్డ్ తహసీల్దార్ రంగనాయకులు పాల్గొన్నారు.

– స్థానిక నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డీఆర్‌డీఏ పీడీ ఆనంద్ నాయక్ మాట్లాడారు. కార్యక్రమంలో సీ–డ్యాప్ జిల్లా మేనేజర్ వేణుమాధవ్, నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ ఎండీ ఇంతియాజ్ అహ్మద్ పాల్గొన్నారు.

ఆర్టీసీ వర్క్‌షాప్‌లో.. కడప నగర శివార్లలోని ఆర్టీసీ వర్క్‌షాప్‌లో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఆర్టీసీ కడప జోన్ ఈడీ గిడుగు వెంకటేశ్వరరావు, వర్క్స్ మేనేజర్ అజంతుల్లా, సీఓఎస్ హరినాథ్, డిప్యూటీ సీఏఓ రమణారెడ్డి, సూపర్‌వైజర్లు, జోనల్‌వర్క్‌షాప్ ఉద్యోగులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



కడప కోటిరెడ్డిసర్కిల్ : యోగా దినోత్సవంలో మాట్లాడుతున్న ఈడీ గిడుగు వెంకటేశ్వరరావు



కడప కోటిరెడ్డిసర్కిల్ : యోగా దినోత్సవంలో పాల్గొన్న డీఆర్‌డీఏ పీడీ ఆనంద్‌నాయక్



కడప కోటిరెడ్డిసర్కిల్ : యోగాసనాలను అభ్యసింపజేస్తున్న యోగా మాస్టర్ చలపతి గౌడ్

అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో హోమం

రాయచోటి టౌన్ : పాత రాయచోటిలో వెలసిన శ్రీ అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా ఆలయంలో మహాగణపతి హోమం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. శుక్రవారం ఆలయంలో వేదపండితుల ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు భక్తులతో కలసి హోమం నిర్వహించారు. అనంతరం ఆలయంలో అగస్త్యేశ్వరుడి మూల విరాట్‌కు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి పల్లకీలో ఉంచి ఊరేగించారు. అంతకు ముందుగా అగస్త్యేశ్వరుడికి అభిషేకాలు, పూజలు నిర్వహించి అందంగా అలంకరించి భక్తుల దర్శన ఏర్పాటు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

దోమల నివారణకు చర్యలు చేపట్టాలి

కడప కార్పొరేషన్: ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని నగరపాలక కమిషనర్ జీఎస్ఎస్ ప్రవీణ్‌చంద్ సూచించారు. శుక్రవారం స్థానిక బుద్దాయపల్లెలో ఆయన ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి శుక్రవారం రోజున ప్రజలు వారి గృహాలలో నిల్వ ఉన్న నీటిని మార్చాలని, ఇంటి ఆవరణంలో ఉన్న టెంకాయ చిప్పలు, పూల తొట్లు, టైర్లు, చెత్తకుండీలను శుభ్రం చేసుకోవాలన్నారు. వచ్చే నెలలో రుతుపవనాల వల్ల వర్షాలు కురిసే అవకాశం ఉందని, నీరు నిలిచి ఉండే ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పిల్లలు, పెద్దలకు డెంగీ, మలేరియా సోకే అవకాశం ఉన్నందున ప్రజలు ఎప్పటికప్పుడు పరిసర ప్రాంతాలను శుభ్రం చేసుకోవాలన్నారు. శానిటేషన్ అధికారులు పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. మార్నింగ్ విజిట్‌లో ఆయన గాంధీ ప్లాజా, మున్సిపల్ స్టేడియం, మహాప్రస్థానం, వైఎస్సార్ పోలీస్ కాలనీ, శ్రీక్రిష్ణదేవరాయ కాలనీలను పరిశీలించారు. గాంధీప్లాజాలో పచ్చదనం పెంపొందించాలని, మున్సిపల్ స్టేడియంలో హాకీ మైదానం పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. హాహాకీ గ్రౌండ్ చుట్టూ ఫెన్సింగ్, స్ప్రింక్లర్స్ ఏర్పాటు చేయాలన్నారు. గ్యాలరీ పనులను వేగవంతం చేయాలన్నారు. స్కేటింగ్ రింక్ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. మహాప్రస్థానం శ్మశానవాటికలో ప్లంబింగ్, ఎలక్ట్రికల్ పనులను ప్రారంభించాలని, అంతర్గత రోడ్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక ఇంజినీరింగ్, శానిటేషన్ అధికారులు పాల్గొన్నారు.



బుద్దాయపల్లెలో డ్రై డే గూర్చి అవగాహన కల్పిస్తున్న కమిషనర్ ప్రవీణ్‌చంద్

కవిత్వ సృజన కర్త 'కరుణశ్రీ'

కడప కల్చరల్ : కరుణశ్రీ జంధ్యాల పాపయ్య శాస్త్రి కవిత్వంలో కరుణారసమయ కావ్యాలు పాఠకులను ఉర్రూతలూగించాయని వైఎస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి అన్నారు. సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం కడప రాజీవ్ కల్చరల్ క్లబ్‌లో జంధ్యాల పాపయ్య శాస్త్రి 32వ వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కవి, డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి, బ్యాంకు గంగయ్య, గండి రామసుబ్బయ్య, రవీంద్రనాథ్ రెడ్డి, గంగయ్య యాదవ్, వెంకటరమణ, గడికోట రెడ్డయ్య, మాదిరెడ్డి వెంకటరమణ, బాల ఓబయ్య, జ్యోతి జార్జి పాల్గొన్నారు.